జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 10, జనవరి 2026
www.prajajyothinews.com
పేజీలు :10

# కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి అభివృద్ధి పనులపై చర్చించారు



## 30 ఏళ్ల నిరంతర శ్రమ వల్లే హైదరాబాద్

# ప్రపంచ నగరాలతో పోటీ

- జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూయార్క్‌లతో తెలంగాణ పోటీ
- పక్కరాష్ట్రాలతో మేం వివాదాలు కోరుకోవడం లేదు
- 2034 నాటికి 1 ట్రిలియన్ 2047 నాటికి 3 ట్రిలియన్ తెలంగాణ అభివృద్ధి
- సుజెన్ మెడికేర్ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్‌ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

మహేశ్వరం, జనవరి 09,(ప్రజా జ్యోతి) 30 ఏళ్ల నిరంతర శ్రమ వల్లే హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల ఈ సిటీలో సుజెన్ మెడికేర్ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు 4లో..



## జిహెచ్ఎంసి ఎన్నికలకు నియోజకవర్గ నాయకులు సన్నద్ధం కావాలి

### - ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి) జిహెచ్ఎంసి ఎన్నికలకు నాయకులు సన్నద్ధం కావాలని మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో పలుచోట్ల విస్తృత సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజక వర్గంలో ఇప్పటికే విస్తృతంగా అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేస్తూ ప్రస్తుతం మధ్యలో నిలిచిపోయిన ఎస్ఎన్ డి పి నాలా పనులు, పూర్తి కాని అభివృద్ధి పనులను వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆమె విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి ఏర్పడిన తరువాత స్థానిక నాయకులు,

వివరాల2లో..

## అంటువ్యాధుల నుంచి వ్యక్తిగతీకరించిన వైద్యం దాకా భారత్ నేడు భవిష్యత్ ఆరోగ్య సంరక్షణ దశలోకి ప్రవేశిస్తోంది: డాక్టర్ జితేంద్ర సింగ్



హైదరాబాద్ జనవరి 09,(ప్రజా జ్యోతి) అరుదైన, జన్యు వ్యాధుల ముందస్తు గుర్తింపుతోపాటు అందుబాటు వ్యయంతో వాటికి చికిత్స చేయడం ఆరోగ్య సంరక్షణ రంగంలో నేడు అతి పెద్ద సవాళ్లని కేంద్ర శాస్త్ర-సాంకేతిక, భూవిజ్ఞాన (స్వతంత్ర బాధ్యత), అంతరిక్ష, అణుశక్తి శాఖలు సహా పీఎంవో సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ఈ రోజు హైదరాబాద్‌లో ఓ కార్యక్రమం సందర్భంగా ప్రసంగిస్తూ- జన్యుశాస్త్రం, బయోటెక్నాలజీ, వ్యాధి నివారక ఆరోగ్య సంరక్షణ

వివరాలు 7లో..



## సంక్రాంతి రద్దీకి రైల్వే ప్రత్యేక చర్యలు

సంక్రాంతి సీజన్‌లో రద్దీ నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టిన దక్షణ మధ్య రైల్వే

వివరాలు3లో..

## అవినీతి లేని సమాజం కావాలి

### చంచల్‌గూడ జైలు ఎస్పీ శివకుమార్ గౌడ్

ప్రజా జ్యోతి ప్రతినిది హైదరాబాద్ అవినీతి రహిత సమాజం కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ నిరంతరం పోరాటం చేయాలని చంచల్ గూడ జైలు ఎస్పీ శివకుమార్ గౌడ్ అన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ క్యాలెండర్ శుక్రవారం చంచల్ గూడ జైల్లో సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటితో

2లో..



# కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ను కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

## నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి అభివృద్ధి పనులపై చర్చించారు

**కుత్బుల్లాపూర్ జనవరి 9(ప్రజా జ్యోతి)** మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ కమిషనర్ సందీప్ కుమార్ ఝా కలిశారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లకు సంబంధించిన ముఖ్య నాయకులతో కలిసి కమిషనర్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమస్యలను వివరించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 24డివిజన్లకు సంబంధించిన పలు కాలనీలలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. వినతి పత్రం అందజేసి.. వాటి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పెండింగ్ లో ఉన్న రోడ్డు వర్క్స్, కమ్యూనిటీ హాల్లు,పార్కుల అభివృద్ధి, మహిళా భవనాలు, కాంపౌండ్ వాల్స్, వీధి లైట్లు, డ్రైనేజి సీసి కెమెరాలు త్వరతగతిన పూర్తి చేయాలని కమిషనర్ ను కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ వెంటనే వాటిని మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కూన



శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి పునర్విభజనలో భాగంగా పాలనా సౌలభ్యం కోసం కుత్బుల్లాపూర్ జోన్ ఏర్పాటు చేసి, 24డివిజన్లను ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికృతజ్ఞతలు తెలిపారు. గత 10ఏళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ పూర్తిగా నియోజకవర్గాన్ని నిర్లక్ష్యం చేశారాని విమర్శించారు.

# జిహెచ్ఎంసి ఎన్నికలకు నియోజకవర్గ నాయకులు సన్నద్ధం కావాలి

### - ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి)** జిహెచ్ఎంసి ఎన్నికలకు నాయకులు సన్నద్ధం కావాలని మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యులు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో పలుచోట్ల విస్తృత సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజక వర్గంలో ఇప్పటికే విస్తృతంగా అభివృద్ధి పనులు చేపట్టామని గుర్తు చేస్తూ ప్రస్తుతం మధ్యలో నిలిచిపోయిన ఎస్ఎన్ డి పి నాలా పనులు, పూర్తి కాని అభివృద్ధి పనులను వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని జిహెచ్ఎంసి అధికారులను ఆమె విజ్ఞప్తి చేశారు. జిహెచ్ఎంసి ఏర్పడిన తరువాత స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఒక స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలనే ఉద్దేశంతో ఈ సమావేశాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలకు ఇప్పటి నుంచే అందరూ సన్నద్ధంగా కావాలని సూచించారు. నాయకులకు కార్యకర్తలకు దశా--దిశ నిర్దేశాల సూచనలు చేశారు.సమిష్టి పోరాటంతో ముందుకు సాగాలని నాయకులకు పిలుపునిచ్చారు.జిహెచ్ఎంసి ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధించి విజయఢంకా మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పక్కా ప్రణాళికతో, పద్ధతిగా ఎన్నికల బరిలోకి దిగితే విజయం తప్పదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, రామిడి రాంరెడ్డి, అర్కల కామేష్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భూపేష్ గౌడ్ , రామోల శేఖర్ రెడ్డి,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# 'వికసిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్-2026'పై పీఐబీ హైదరాబాద్‌లో విలేకరుల సమావేశం




**డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి)**న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈనెల 9 నుంచి 12 వం-కు జరగనున్న "వికసిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్ (వీబీవైఎల్డీ)-2026" కార్యక్రమంపై విలేకరుల సమావేశాన్ని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్ తెలంగాణ విభాగం ఆధ్వర్యంలో పీఐబీ హైదరాబాద్ కార్యాలయంలో నిర్వహించారు. జాతీయ యువజన ఉత్సవానికి నూతన రూపమైన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్-2026' రెండవ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నాలుగు రోజుల కార్యక్రమం జనవరి 9 నుంచి 12 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి సంబంధించి బృహత్తరమైన ఎంపిక ప్రక్రియ కొనసాగింది. మై భారత్ వేదిక ద్వారా నిర్వహించిన క్విజ్‌లో దేశవ్యాప్తంగా సుమారు 50 లక్షల మంది యువత పాల్గొన్నారు. పది ప్రధాన ఇతివృత్తాలపై వ్యాసాలు సమర్పించిన 2.5 లక్షల మంది నుంచి 15,000 మందిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశారు. దేశంలోని 677 జిల్లాల నుంచి జానపద కళలు, కవిత్వం, చిత్రలేఖనం వంటి విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 954 మంది విజేతలు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారు. ఈ ఉత్సవ ముగింపు వేడుకను జనవరి 12న నిర్వహిస్తారు. ఈ ముగింపు కార్యక్రమానికి గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ హాజరవుతారు., పీ ఐ బి, మీడియా కమ్యూనికేషన్ ఆఫీసర్ వర్గంటి గాయత్రి, మై భారత్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ గంటా రాజేశ్, హైదరాబాద్ జిల్లా యువజన అధికారిణి ఖుష్బు గుప్తా, రంగారెడ్డి జిల్లా యువజన అధికారి శ్రీ ఐసయ్య , ఈ విలేకరుల సమావేశంలో పాల్గొని కార్యక్రమ విశేషాలను మీడియాతో పంచుకున్నారు.

# 3 లక్షల రూపాయల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

**బోయిన్‌పల్లి, జనవరి 9 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని తిరుమలగిరి సుభాష్ నగర్‌కు చెందిన కాకదె చంద్రకాంత రావు సతీమణి లలిత అత్యవసర వైద్య చికిత్సకు ప్రభుత్వం నుంచి రూ. 3 లక్షల ఎల్ ఓ సి మంజూరు అయ్యేలా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ చర్యలు తీసుకున్నారు. శుక్రవారం తుకారం గేట్‌లోని తన నివాసంలో లలిత కుటుంబ సభ్యులకు ఎల్ ఓ సి పత్రాన్ని అందజేశారు. అత్యవసర సమయంలో స్పందించిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# శాంతినికేతన్ హైస్కూల్లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో గల శాంతిని కేతన్ టాలెంట్ హైస్కూల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కలిసి రంగవల్లులను తీరై రీతులలో అందంగా వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నరేష్, ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల చైర్మన్ సీహెచ్ .లీలధర్ ఆదేశానుసారం పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించమన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్ననాటి నుంచే పిల్లలకు పరిచయం చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొని తమ కళాత్మక ప్రతిభను ప్రదర్శించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బహుమతులను అందజేశారు. విజేతగా నిలిచిన విద్యార్థులకు ప్రిన్సిపల్ నరేష్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు.

# అవినీతి లేని సమాజం కావాలి

### చంచల్ గూడ జైలు ఎస్పీ శివకుమార్ గౌడ్



**ప్రజా జ్యోతి ప్రతినిది** హైదరాబాద్అవినీతి రహిత సమాజం కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ నిరంతరం పోరాటం చేయాలని చంచల్ గూడ జైలు ఎస్పీ శివకుమార్ గౌడ్ అన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ క్యాలెండర్ శుక్రవారం చంచల్ గూడ జైల్లో సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటితో కలిసి ఆవిష్కరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ అవినీతిని ప్రశ్నించడంతో పాటు, నిజాయితీని రక్షంచడం మనపై ఉందన్నారు. సంస్థ చేసే కార్యక్రమాలు, పోరాటం నిరంతరం కొనసాగాలని, యువతను, మహిళలను సంస్థలో భాగస్వామ్యులం చేయాలన్నారు. ప్రజల అభివృద్ది కోసం, అవినీతి నిర్మూలన కోసం ప్రభుత్వాలు నిరంతరం జవాబుదారీ పాలన అందించాలన్నారు ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ హైదరాబాద్ అధ్యక్షుడు కొన్నె దేవేందర్, ముందడుగు ఫౌండేషన్ అధ్యక్షుడు కొమటి రమేశ్ బాబు, సీనియర్ నాయకులు వరికుప్పల గంగాధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్‌లో 2026 క్యాలెండర్ల ఆవిష్కరణ



**బోయిన్‌పల్లి, జనవరి 9. (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ పరిధిలోని కల్వారి డెలివరెన్స్ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2026 సందర్భంగా రూపొందించిన 1000 క్యాలెండర్లను ఆ సంస్థ బ్రదర్, పాస్టర్ సతీష్ జాన్ మెర్ఫి జాన్ సొంత ఖర్చులతో ముద్రించారు. ఈ క్యాలెండర్లను ఓల్డ్ బోయిన్ పల్లి 119 డివిజన్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ చేతుల మీదుగా వారి నివాసంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టర్ సతీష్ జాన్ మెర్ఫి జాన్ సాయి సాగర్ కాలనీ, మానసరోవర్ హైట్స్ సమీపంలో నివసిస్తున్నారు.

## హరిదాసు వేషధారణలో నిర్విన్ గౌడ్



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి కృష్ణ కింగ్ డమ్స్ ప్లే స్కూల్లో సౌత్ అండ్ పార్క్ మనసురాబాద్ సంక్రాంతి వేడుకల్లో భాగంగా హరిదాస్ వేషధారణలో పాతూరి నిర్విన్ గౌడ్ ఎంతగానో అలరించాడు హరిదాసు వేషధారణలో కాషాయ రంగు దుస్తులు తలపై అక్షయపాత్ర కాళ్లకు గజ్జలు మెడలో పూలదండ నుదుట తిలకం చేతిలో చిరుతలు పట్టుకొని స్కూల్ ప్రాంగణం తిరుగుతూ హరి దాసు వేషధారణలో ఎంతగానో అల రించాడు మన సంస్కృతి సాంప్రదాయాలు ఎప్పటికీ కాపాడుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లోని ఆత్మకూరి రామారావు భారతీయ విద్యాభవన్



ప్రాంగణంలో శుక్రవారం “సంక్రాంతి సంబరాలు” ఘనంగా నిర్వహించారు. సీనియర్ జర్నలిస్ట్ డా. రేవతి ముఖ్య అతిథిగా హాజరుకాగా, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీలతా నాయర్ విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. పాంశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో , మరి కొంతమంది విద్యార్థులు హరిదాసుల వేషధారణలో గంగిరెద్దుతో ప్రదర్శన ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమం సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఎంతో ఉత్సాహంగా సాగింది .విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆహార స్టాళ్లతో పాఠశాల ప్రాంగణమంతా కళకళలాడింది. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రుల కోసం గాలిపటాల పోటీలు, రంగోలి పోటీలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సకినాలు, రవ్వ లడ్డూలు వంటి ప్రత్యేక సంప్రదాయ వంటకాలు ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమం ఆనందోత్సాహాలతో విజయవంతంగా ముగిసింది.

## సంక్రాంతి రద్దీకి రైల్వే ప్రత్యేక చర్యలు

### సంక్రాంతి సీజన్‌లో రద్దీ నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టిన దక్షణ మధ్యరైల్వే





**సికింద్రాబాద్ / బోయిన్ పల్లి, జనవరి 9 (ప్రజా జ్యోతి):** సంక్రాంతి పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీ పెరుగుతుందని అంచనా వేసిన దక్షణ మధ్యరైల్వే జంట నగరాల రైల్వే స్టేషన్లలో ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం 17 బుకింగ్ కౌంటర్లు, 20 ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషీన్లు ఏర్పాటు చేశారు. రైల్వన్ మొబైల్ యాప్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నారు. రైల్వన్ యాప్ ద్వారా బుక్ చేసే అన్‌రిజర్వ్ టికెట్లపై 3 శాతం రాయితీని 14 జనవరి 2026 నుంచి 14 జులై 2026 వరకు అమలు చేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. పండుగ సమయంలో సికింద్రాబాద్‌లో రోజుకు సగటున 2.20 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారని అంచనా. రద్దీ నియంత్రణకు టిటీఈ, ఆర్‌పిఎఫ్ సిబ్బందితో ప్రత్యేక బృందాలు, 24ఇ7 సీసీటీవీ నిఘా ఏర్పాటు చేశారు. అదనపు స్టాపేజీలు, పార్కింగ్ మార్పులతో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

# కంటోన్మెంట్ వార్డ్--3లో బస్తీ బాట కార్యక్రమం

### రెండు బోర్వెల్ సమస్యలకు తక్షణ పరిష్కారం: భానుక నర్మదా





**సికింద్రాబాద్, జనవరి 9 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వార్డ్--3లో కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ ఆధ్వర్యంలో శుక్రవారం బస్తీ బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీలో పర్యటించిన ఆమె స్థానికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా. శీతల పోచమ్మ ఆలయం, బాలంరాయ్ ప్రాంతంలో ఉన్న బోర్వెల్ సమస్యను తక్షణమే గుర్తించి నూతన సబ్‌మర్సిబుల్ మోటార్‌ను ఏర్పాటు చేసి పరిష్కరించారు.. శ్రీరామ్ నగర్ మూడ్ ఫోర్డ్ డబుల్ బెడ్రూం ఇళ్ల కాలనీలో కొంతకాలంగా పాడైపోయిన బోర్వెల్‌కు మరమత్తులు చేపట్టి, కొత్త సబ్‌మర్సిబుల్ మోటార్‌ను అమర్చారు. గత ఆరు నెలలుగా బోర్వెల్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలియజేయడంతో, బానుక నర్మద వెంటనే స్పందించి కేవలం ఆరు రోజుల్లోనే రెండు కొత్త సబ్‌మర్సిబుల్ మోటార్లను ఏర్పాటు చేసి నీటి సమస్యను పూర్తిగా పరిష్కరించారు. తమ దీర్ఘకాల సమస్యకు పరిష్కారం లభించడంతో బస్తీ వాసులు ఆమెకు పెద్ద ఎత్తున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బానుక నర్మద మాట్లాడుతూ, నెలల తరబడి సమస్య ఉన్నా పట్టించుకునే నాథుడు లేకపోవడం బాధాకరమని, కొందరు నాయకులు ఫోటోలకు పరిమితమవుతున్నారని విమర్శించారు. తమకు అవకాశం లభించిన వెంటనే ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తున్నామని, రాబోయే రోజుల్లో స్థానిక పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ సహకారంతో కంటోన్మెంట్ ప్రాంతంలోని సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహంకాళి జిల్లా ఉపాధ్యక్షులు బి.ఎన్. శ్రీనివాస్, వార్డ్ అధ్యక్షులు అరుణ్, బీజేపీ సీనియర్ నాయకులు భాగ్యమ్మ, వినోద, విజయలక్ష్మి, రేఖతో పాటు పెద్ద సంఖ్యలో బస్తీ వాసులు పాల్గొన్నారు.

# కేటీఆర్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ

**శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై సుదీర్ఘ చర్చ**
**కేటీఆర్ దృష్టికి అక్రమ కేసుల వేధింపులను తీసుకువెళ్లిన చిర్రా రవీందర్ యాదవ్**
**కాంగ్రెస్ పార్టీ కుట్రలను ఎదుర్కొని పోరాడుతున్నామని స్పష్టం**
**పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ హామీ**
**భారాస శ్రేణులపై నమోదైన కేసుల వివరాలు , తాజా పరిణామాలను వివరించిన యువనేత చిర్రా**
**నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలు కేటీఆర్ కి వివరించిన చిర్రా రవీందర్ యాదవ్**
**శేరిలింగంపల్లిలోని అన్ని డివిజన్ లో భారాసదే గెలుపు**
**కేటీఆర్ నాయకత్వంలో విజయబావుట ఎగరవేస్తాం**
**శేరిలింగంపల్లి యువ నాయకులు, భారాస సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ వెల్లడి**



**శేరిలింగంపల్లి,జనవరి 09 (ప్రజాజ్యోతి):** భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో శేరిలింగంపల్లి యువ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పార్టీ బలోపేతం,తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ విస్తృత కార్యక్రమాలను కేటీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ వివరించారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పలు వివరాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలోని పరిస్థితులను కేటీఆర్ కి చిర్రా రవీందర్ యాదవ్ వివరించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక భారాస నేతలను అక్రమ కేసులతో వేధిస్తుండటాన్ని కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు. అన్యాయంగా కేసులు నమోదు చేయించి పార్టీ కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తున్నారని, కాంగ్రెస్ నేతలు చేస్తున్నకుట్రలను వివరించారు. అక్రమ కేసులపై పోరాడేందుకు పార్టీ అండగా ఉంటుందని చిర్రా రవీందర్ యాదవ్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. పార్టీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోవద్దని సూచించినట్లుగా చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు. అనంతరం పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలను కేటీఆర్ దృష్టికి చిర్రా రవీందర్ యాదవ్ తీసుకువెళ్లినట్లుగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా చిర్రా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో భారాస పార్టీ శేరిలింగంపల్లిలోని అన్ని డివిజన్ లను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో విజయబావుట ఎగరవేస్తామని చిర్రా రవీందర్ యాదవ్ తెలిపారు.

## ఒక సంవత్సర కాలం పూర్తి అయిన శిలాపలకానికి పుట్టిన రోజు శుభాకాంక్షలు

**శుభోదయ కాలనీ లో శిలాపలకానికి కేక్ కట్ చేసి విన్నూత నిరసన**
**శిలాపలకశీ పెట్టి ఈ రోజుకి సంవత్సర కాలం పూర్తి అయిన ఒక పని కూడా పూర్తి చేయని వైనం...**
**పేరుకే శిలాపలకాలు ..పనులు మాత్రం శుణ్యం...**
**ఎమ్మెల్యే ఇలాంటి శిలాపలకాలు ఎన్ని ఉన్నాయో వాటి మీద దృష్టి పెట్టండి..**
**శిలాపలకాలు పెట్టి ప్రజలను మభ్య పెట్టకండి..**
**త్వరగా పనులు పూర్తి చేయండి...**
**ముందు పెట్టిన శిలాపలకాల పనులు పూర్తి చేసి మళ్ళీ కొత్త శిలాపలకలు పెట్టండి ఎమ్మెల్యే**
**మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.**



**శేరిలింగంపల్లి,జనవరి 09 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ శుభోదయ కాలనీ లో ఒక సంవత్సరం కాలం పూర్తి అయిన శిలాపలకానికి కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి వినూత్న నిరసన తెలియచేసిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి. మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ 5 సంవత్సరాల కాలం లో శుభోదయ కాలనీ లో ఒక రూపాయి పని కూడా చేయని ప్రజాప్రతినిధులకు ఈ నిరసన అంకిత అని, శిలాపలకశీ పెట్టి ఈ రోజుకి సంవత్సర కాలం పూర్తి అయిన ఒక పని కూడా పూర్తి చేయని వైనం అని, పేరుకే శిలాపలకాలు ..పనులు మాత్రం శుణ్యం... అని, ఎమ్మెల్యే ఇలాంటి శిలాపలకాలు ఎన్ని ఉన్నాయో వాటి మీద దృష్టి పెట్టండి.. అని, శిలాపలకాలు పెట్టి ప్రజలను మభ్య పెట్టకండి.. త్వరగా పనులు పూర్తి చేయండి... అని, ముందు పెట్టిన శిలాపలకాల పనులు పూర్తి చేసి మళ్ళీ కొత్త శిలాపలకలు పెట్టండి ఎమ్మెల్యే అని డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎం.డి సలీం, చందర్ రావు, ప్రమోద్, అనంత రెడ్డి, మల్లేష్, ఎం.డి ఫయస్, శభనా, సునీత తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల నిరంతర శ్రమ వల్లే హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ

**-జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూయార్క్‌లతో తెలంగాణ పోటీ**
**-పక్కరాష్ట్రాలతో మేం వివాదాలు కోరుకోవడం లేదు**
**-2034 నాటికి 1 ట్రిలియన్ 2047 నాటికి 3 ట్రిలియన్ తెలంగాణ అభివృద్ధి**
**-సుజెన్ మెడికేర్ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్ ని ప్రారంభించిన**
**-తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**-శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**
**-రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**
**- శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**











**మహేశ్వరం, జనవరి 09,(ప్రజా జ్యోతి)** 30 ఏళ్ల నిరంతర శ్రమ వల్లే హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడుతుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల ఈ సిటీలో సుజెన్ మెడికేర్ ఫ్లూయిడ్స్ తయారీ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 1995 నుంచి 2025 వరకు 30 ఏళ్ల నిరంతర శ్రమ వల్లే హైదరాబాద్ ప్రపంచ నగరాలతో పోటీ పడగలుగుతోందన్నారు. జర్మన్ టెక్నాలజీతో దక్షణ భారత దేశంలోనే ఐవీ ఫ్లూయిడ్స్ తయారీలో గొప్ప సంస్థను ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లో భావనగా సుజెన్ మెడికేర్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషం, గ్లోబల్ సమ్మిట్ ద్వారా తెలంగాణ పాలసీ డాక్యుమెంట్ ను విడుదల చేశామని తెలిపారు. క్యూర్, ప్యూర్, రేర్ మూడు భాగాలుగా తెలంగాణ అభివృద్ధి ఉంటుందని, 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఎకానమిగా, 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమిగా తెలంగాణను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ క్యూర్, ప్యూర్ పై ఆధారపడి ఉంటుందని, ప్రపంచంలోని గొప్ప నగరాలతో హైదరాబాద్, తెలంగాణ పోటీ పడుతోందని, జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, న్యూయార్క్ లతో తెలంగాణ పోటీ పడుతోంది అందులో భాగంగా యువ పారిశ్రామిక వేత్తలు ప్రారంభించే పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. దేశంలో ఉత్పత్తి చేసే బల్క్ డ్రగ్స్ లో 40 శాతం తెలంగాణ నుంచి ఉత్పత్తి అవుతున్నాయి ప్రపంచమే మనవైపు చూసేలా ఫార్మా రంగంలో రాణిస్తున్నామని, మన దగ్గర చదువుకుని వెళ్లిన వారు గ్లోబల్ కంపెనీలకు సీఈవోలుగా ఉన్నారని తెలిపారు. ఇది మనకు ఎంతో గర్వకారణం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలంటే ప్రైవేట్ రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి పంచాయితీ కావాలా? నీళ్లు కావాలా? అని అడిగితే నేను నీళ్లే కావాలని కోరుకుంటా, వివాదం కావాలా? పరిష్కారం కావాలా? అని అడిగితే పరిష్కారం కావాలని కోరుకుంటా నీళ్ల వివాదం ముసుగులో రాజకీయ లబ్ది పొందాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి లేదు రాజకీయాలకు అతీతంగా పరిష్కారం కోసం అందరూ సహకరించాలని పార్టీలను విజ్ఞప్తి చేస్తున్నాని అన్నారు. మన సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకుందాం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా కృష్ణా నదిపై ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు అడ్డంకులు పెట్టకండి అడ్డంకులతో కేంద్ర ప్రభుత్వ నిధులు రావడంలేదు, రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతోంది మేం వివాదం కోరుకోవడంలేదు, పరిష్కారం కోరుకుంటున్నాం రాజకీయ ప్రయోజనాలు కాదు ప్రజల ప్రయోజనాల కోసం, రైతుల ప్రయోజనాల కోసం ఆలోచిస్తున్నామని అన్నారు. తెలంగాణకు పోర్టు కనెక్టివిటీ రావాలంటే పక్క రాష్ట్రం సహకారం ఉండాలి రెండు రాష్ట్రాలు పరస్పరం సహకరించకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయి ఇందుకోసం పక్క రాష్ట్రంతో చర్చలు కొనసాగుతాయి పక్క రాష్ట్రాలతో మేం వివాదాలు కోరుకోవడం లేదు అది ఏపీ అయినా, కర్ణాటక అయినా, తమిళనాడు అయినా, మహారాష్ట్ర అయినా పరస్పర సహకారమే కోరుకుంటున్నాం రాబోయే పదేళ్లల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో ఉంటున్నామని గర్వంగా చెప్పుకునేలా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, టీజీ ఐఐసీ చైర్మన్ టి. నిర్మల జగ్గారెడ్డి , చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ లు పట్నం సునీత మహేందర్ రెడ్డి, తీగల అనిత హరినాథ్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, టిజిఐఐసి వైస్ ఎండి శశాంక (ఐఏఎస్), డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ షహనావాజ్ ఖాసీం, టీయూఎఫ్ఐడిసి ఛైర్మన్ చల్లా నర్సింహా రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర డైరీలు క్యాలెండర్లను ప్రారంభించిన పీఏసీ చైర్మన్ గాంధీ

**- బిల్డర్ అధినేత బలరాం యాదవ్ ఆధ్వర్యంలో**





**శేరిలింగంపల్లి,జనవరి 09 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయి హర్ష బిల్డర్స్ అధినేత బలరామ్ యాదవ్ నూతన సంవత్సర డైరీలు క్యాలెండర్లు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ చేత ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జరిగిన కార్యక్రమంలో పిఎసి చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ... ముందుగా ప్రతి ఒక్కరికి నూతన సంవత్సరం సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుకుంటూ... బలరాం యాదవ్ ప్రముఖ బిల్డర్ నూతన సంవ త్సరంలో వారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతోను కొనసాగుతూ పదిమందికి మరింత సేవా కార్యక్రమా లను చేయుటకు ముందు వరుసలో ఉండేలా భగవంతుడు ఆయనకు బలం చేకూర్చాలన్నారు. ఈ సందర్భంగా డైరీ లు క్యాలెండర్లను సైతం వారు వారి అభిమానులకు రాజకీయ చోటామోటా నాయకులకు అందివడంలో చూపుతున్న ఉత్సాహం ఏడాది పడుకున్న ఆయనకు దేవుడు కలిగించాలని కోరారు. అలాగే తెలుగు జ్యోతి న్యూస్ ఎడిటర్ దువ్వల శేఖర్ యాదవ్ను సైతం కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగరాజు యాదవ్ రమేష్ యాదవ్ కృష్ణ యాదవ్ యాదిరెడ్డి అవధి ష్ నారాయణ హనుమంత రెడ్డి మల్లేష్ యాదవ్ టి వెంకటేష్ ఆంజనేయులు రేపల్లె అశోక్ జైపాల్ రెడ్డి నరసింహారెడ్డి సందీప్ పుండరీకం సన్నీ యాదవ్ వీరన్న పగిడి శివ సత్యనారాయణ,జర్నలిస్టు లు మారుతికుమార్,కృష్ణ,బాబు గౌడ్. పల్నాటి శ్రీనివాస్, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## హరిదాసు వేషధారణలో నిర్విన్ గౌడ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** కృష్ణ కింగ్ డమ్స్ ప్లే స్కూల్లో సౌత్ అండ్ పార్క్ మనసురాబాద్ సంక్రాంతి వేడుకల్లో భాగంగా హరిదాస్ వేషధారణలో పాతూరి నిర్విన్ గౌడ్ ఎంతగానో అల రించాడు హరిదాసు వేషధారణలో కాషాయ రంగు దుస్తులు తలపై అక్షయ పాత్ర కాళ్లకు గజ్జలు మెడలో పూల దండ నుదుట తిలకం చేతిలో చిరుతలు పట్టుకొని స్కూల్ ప్రాంగణం తిరుగుతూ హరిదాసు వేషధారణలో ఎంతగానో అలరించాడు మన సంస్కృతి సాంప్రదాయాలు ఎప్పటికీ కాపాడుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ఫ్లై ఓవర్ పనులను పరిశీలించిన అడిషనల్ కమిషనర్ జి.శ్రీజన ఐఏఎస్

**- జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే**



**శేరిలింగంపల్లి,జనవరి 09 (ప్రజాజ్యోతి):** జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ జి. శ్రీజన ఐఏఎస్, జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే శాఖాపరమైన అధికారులతో కలిసి, హై – సిటీ పనులలో భాగంగా గుల్ మోహర్ పార్క్ నుండి తారానగర్ ఫ్లైఓవర్ అలాగే అమిన్పూర్ రోడ్ ఆల్విన్ చౌరస్తా ఫ్లైఓవర్ పనుల పురోగతిని సమీక్షించడానికి నడిచారు. ఎపటి వరకు పనులు పూర్తి చేస్తారు అని ఆయ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకునారు, భూసేకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత సర్వీస్ రోడ్డు పూర్తవుతుందని ప్రాజెక్ట్ ఇంజనీర్లు మేడమ్ కి తెలియజేశారు. హై–సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా ఖాజాగూడ జంక్షన్‌లోని ప్రతిపాదిత ఫ్లైఓవర్ మరియు అండర్‌పాస్ స్థలాన్ని కూడా అడిషనల్ కమిషనర్ సందర్శించారు. జరిగే పనుల విషయం జోనల్ కమిషనర్ హేమంత్ ఐఏఎస్ అడిషనల్ కమిషనర్ జి. శ్రీజన ఐఏఎస్ కి వివరించారు. ఈ సమయంలో, డిసి ప్రశాంతి, సిసిపి వెంకన్న, సిటీ ప్లానర్ శ్యామ్ ఏసిపి వెంకటరమణ డిఇ ప్రాజెక్ట్స్ హరీష్, ఇతర అధికారులు అడిషనల్ కమిషనర్‌తో కలిసి పాల్గొనారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ ముగ్గుల పోటీలు

## - నిర్వహించిన కొమిరిశెట్టి సాయిబాబా తాడి బోయిన రామస్వామి



**శేరిలింగంపల్లి, జనవరి 09 (ప్రజాజ్యోతి):** మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా శుక్రవారం మియాపూర్ పరిధిలో గల ఎఫ్ సి ఐ ఉ డబ్ల్యూ ఐ డి ఐ ఏ కాలనీలలలో మహాళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ. .పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో 30 ం 25 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాళు ్ళ చంద్రకళ, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ అడవయ్య 11వ వర్ధంతి

## ఘనంగా నివాళులు అర్పించిన అదం సంతోష్ కుమార్



**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 9. (ప్రజా జ్యోతి):** మెట్టుగూడ మాజీ కార్పొరేటర్ స్వర్గీయ అడవయ్య 11వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం సికింద్రాబాద్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ అదం సంతోష్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్వర్గీయ అడవయ్య అందించిన సేవలను గుర్తుచేసుకుంటూ, ప్రజల కోసం అంకితభావంతో పనిచేసిన గొప్ప నేతగా ఆయనను కొనియాడారు. అనంతరం స్వర్గీయ అడవయ్య స్మృతికి అర్పణగా పేదలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. అయితే ఈ ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి..!

## - బాలానగర్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి



**బాలానగర్, జనవరి 09 (ప్రజా జ్యోతి) :** సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ డివిజన్ ఏసీపీ పింగిలి నరేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు సైబరాబాద్ పోలీసులు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి ప్రజలకు పలు సూచనలు చేశారు.

**సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..**


సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకుంటే ఉత్తమం. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్‌కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని ఏసీపీ రెడ్డి తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# సీఎంఆర్ కళాశాలలో హాక్ ఫెస్ట్ కార్యక్రమం

## -దేశ భవిష్యత్తు నిర్మాణంలో టెక్నాలజీ కీలక పాత్ర

## -చామకూర గోపాల్ రెడ్డి

**మేడ్చల్, జనవరి 9 (ప్రజాజ్యోతి)** సిఎంఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎంఆర్ హ్యాక్ వెస్ట్ 3.0 జాతీయ స్థాయి హ్యాకథన్ కార్యక్రమం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాల నుంచి 188 బృందాలు, 900కు పైగా యువ ఆవిష్కర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఈ హ్యాక్ ఫెస్ట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎంఆర్ గ్రూప్స్ రిజిస్ట్రేషన్ చైర్మన్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, హ్యాక్‌ఫెస్ట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హ్యాక్ వెస్ట్ వంటి వేదికలు విద్యార్థుల్లో ఉన్న ఆవిష్కరణ శక్తిని వెలికి తీసేందుకు అత్యంత అవసరమన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించేది యువతేనని వారు రూపొందించే ఆలోచనలు, పరిష్కారాలే రేపటి భారతదేశాన్ని దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. సమస్యలను గుర్తించి, సాంకేతిక పరిష్కారాలను



రూపొందించే దృక్పథం విద్యార్థుల్లో పెరగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కార్యక్రమంలో సీఈవో అభినవ్ రెడ్డి, డైరెక్టర్ మేజర్ డా. వి.ఎన్. నారాయణ, ప్రిన్సిపాల్ డా. ఏ.శేషు, డీన్ (అకాడెమిక్స్) డా. దేవదాసు, సిఈఈఆర్ హెచ్‌ఓడి బి. సురేష్ రామ్ వివిధ విభాగాల డీన్లు, హెచ్‌ఓడీలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

## - విద్యార్థులు నిజ జీవితంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలి

## - ఉపాధ్యాయులుగా అలరించి ఆకట్టుకున్న విద్యార్థులు

**యాచారం, జనవరి 9 (ప్రజాజ్యోతి):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడిపల్లి నక్కర్తలో శుక్రవారం స్థానిక స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆయా పాత్రల్లో విద్యార్థులు ఎంతగానో ఆకట్టుకున్నారు. జిల్లా కలెక్టర్గా గోపి, డిఇఓగా గౌతమి, పాఠశాల హెడ్మాస్టర్ గా చరణ్, ఎమ్మెల్యేగా శివ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా వివిధ తరగతుల విద్యార్థులు వారి పాత్రను అద్భుతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురుని ఆకట్టుకున్నారు. పాల్గొన్న సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్, పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు నిజజీవితంలో కూడా విభిన్నమైన ఉన్నత స్థానాలను అధిరోహించి జీవితంలో ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులుగా మారి ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.




కార్యక్రమంలో వార్డు మెంబరు మాధవి, ప్రధానోపాధ్యాయులు ఉదయశ్రీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పులిమామిడి గ్రామాన్ని అన్ని రంగాలలో

# అభివృద్ధి చేయడమే లక్ష్యం

**-గ్రామంలో ఉన్న ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేస్తా**

**- గ్రామ ప్రజల సంక్షమ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా**

**- పులిమామిడి గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్**

**- పులిమామిడి గ్రామ ఉప సర్పంచ్ రాములు**



**మహేశ్వరం,కందుకూరు, జనవరి 09,(ప్రజా జ్యోతి)** పులిమామిడి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం అని పులిమామిడి గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్ ,పులిమామిడి గ్రామ ఉప సర్పంచ్ రాములు అన్నారు. ఈ సందర్భంగా కందుకూరు మండలం పులిమామిడి గ్రామ సర్పంచ్ ఎంబడి రమేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ రమేష్ అన్నారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న ముఖ్యంగా వాటర్ అండర్ డ్రైనేజీ,వీధిలైట్లు, సీసీ రోడ్లు సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ అన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కొంతమందికే వచ్చాయని గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. అలాగే పింఛన్లు, వృద్ధులకు వితంతులకు ప్రతి ఒక్కరికి పింఛన్ అందేలా చేస్తానని గ్రామంలో గ్రామ పంచాయతీకి వచ్చే వాటర్ బోరు మోటర్ చెరువులో ఉండడం వల్ల చెరువు నిండినప్పుడు చెరువు మధ్యలో ఉండడం వలన బోరు వేయాలన్న గ్రామపంచాయతీ సిబ్బంది పడవ ద్వారా వెళ్లడం జరుగుతుందని ఈ సమస్యను నేను గ్రామ పంచాయతీ సెక్రెటరీ, పాలకవర్గంతో అధికారులతో కలిసి అతి తొందరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా నా దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కారం చేస్తానని సర్పంచ్ రమేష్ అన్నారు.నాపై నమ్మకం విశ్వాసంతో నన్ను నమ్మి ఓటు వేసి గ్రామ సర్పంచిగా గెలిపించినందుకు గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు, గ్రామ పెద్దల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని సర్పంచ్ రమేష్ అన్నారు. గత రెండు సంవత్సరాల సర్పంచులు లేక నిధులు లేక గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ఇకనుండి రామన్న అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని సర్పంచ్ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, సెక్రెటరీ రాజు,వార్డ్ మెంబర్స్ రవి గౌడ్, మహేష్,లక్ష్మమ్మ,,సాయి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ, తెలంగాణ రాష్ట్రం, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్.హెచ్.ఓ, హైదరాబాద్




**హైదరాబాద్ కందుకూరు, జనవరి 09,(ప్రజా జ్యోతి** భారత ప్రభుత్వ పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అథరిట తెలంగాణలోని బ్యాంకులు మరియు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ల కోసం 09.01.2026న హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టాఫ్ ట్రైనింగ్ సెంటర్‌లో ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: 1. శ్రీ ప్రవేశ్ కుమార్, చీఫ్ జనరల్ మేనేజర్, 2. శ్రీ దౌలత్ అలీ ఖాన్, జనరల్ మేనేజర్, 3. శ్రీ ప్రియబ్రత మిశ్రా, డిప్యూటీ జనరల్ మేనేజర్, ఎస్‌బిఐ 4. శ్రీమ తి దీప్తి సునీల్, డిప్యూటీ జనరల్ మేనేజర్, నాబార్డ్ 5. శ్రీ మహమ్మద్ జయౌర్ రెహమాన్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, ఆర్‌బిఐ 6. శ్రీ దీపక్ ఎన్ ఎస్, హెడ్ – యుఎల్‌ఏ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 7. ఎస్‌ఎల్‌బిసి, తెలంగాణ సభ్య బ్యాంకుల అధికారులు 8. తెలంగాణలోని వివిధ జిల్లాల లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్లుడి ఈ సందర్భంగా పీఎఫ్‌ఆర్‌డీఏ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ ప్రవేశ్ కుమార్ మాట్లాడుతూ, అటల్ పెన్షన్ యోజన (ఏపీవై) యొక్క ప్రధాన విజయాలను హైలైట్ చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశవ్యాప్తంగా ఒక కోటి మంది చందాదారుల నమోదు అత్యంత వేగంగా జరిగిందని ఆయన పేర్కొన్నారు. భారతదేశంలో ఏపీవై పథకం కింద అన్ని బ్యాంకులు కలిసి ఇప్పటివరకు మొత్తం 8.59 కోట్ల మంది చందాదారులను నమోదు చేశా యి. 24 తెలంగాణలో, బ్యాంకులు కలిసి 2025–26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన వార్షిక ఏపీవై లక్ష్యాలలో 61% సాధించాయని, రాష్ట్రం ఈ లక్ష్యాలను అధిగమిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాలలో కూడా ఏపీవైకి గణనీయమైన పరిధి ఉందని నొక్కి చెబుతూ, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులను చురుకుగా నమోదు చేయాలని ఆయన బ్యాంకులను కోరారు. దీర్ఘకాలిక ప్రభుత్వ హామీ, హామీతో కూడిన పెన్షన్ ప్రయోజనాలు మరియు అసంఘటిత రంగ కార్మికులకు ఆర్థిక భద్రత వంటి ఏపీవై యొక్క ప్రత్యేక బలాగాలను ఆయన పునరుద్ఘాటించారు, ఆర్థిక సమ్మిళితాన్ని మరింతగా విస్తరించడానికి కృషిని ముమ్మరం చేయాలని పిలుపునిచ్చారు.ఎస్‌బిఐ మరియు ఎస్‌ఎల్‌బిసి డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ప్రియబ్రత మిశ్రా మాట్లాడుతూ, వృద్ధాప్యంలో పౌరులకు సామాజిక భద్రత కల్పించే లక్ష్యంతో ఉన్న ఏపీవై పథకాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలోని బ్యాంకులు 31.12.2025 నాటికి 2,98,658 మంది చందాదారులను నమోదు చేశాయని ఆయన తెలిపారు. చందాదారుల సంఖ్యను పెంచడనికి ప్రజలలో అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని, రాష్ట్రంలోని బ్యాంకులు ఆర్థిక అక్షరాస్యత కేంద్రాలు, బ్రాంచులు, బీసీ/సీఎస్‌పీలు మొదలైన వివిధ వేదికల ద్వారా ఈ పథకంపై అవగాహన కల్పిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నాబార్డ్ డిజిఎం శ్రీమతి దీప్తి సునీల్, ఆర్‌బిఐ ఏజిఎం శ్రీ మహమ్మద్ జయౌర్ రెహమాన్ మరియు యుబిఐ హెడ్–యుఎల్‌ఏ శ్రీ దీపక్ ఎన్ ఎస్ కూడా ప్రసంగించారు.

## వ్యవసాయ శాఖ పథకాలపై అవగాహన కార్యక్రమం

**యాచారం, జనవరి 9 (ప్రజాజ్యోతి):** ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్, రైతు రిజిస్ట్రేషన్ ఐడి, రైతు సంబంధిత వ్యవసాయ పథకాలపై మండలంలోని పంచాయతీ సెక్రెటరీస్, జిపిఓలకు, నూతన సర్పంచులకు, సర్పంచ్ లకు, ఉపసర్పంచ్ లకు, ఫర్టిలైజర్ డీలర్స్ కు, రైతులకు శుక్రవారం రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి రవినాధ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్, రైతు రిజిస్ట్రేషన్, రైతుకు సంబంధించి అమలులో ఉన్న వ్యవసాయ శాఖ పథకాలపై అవగాహన కల్పించారు. జిల్లాలో రాబోయే ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ అవగాహన కార్యక్రమంలో భాగంగా ఫర్టిలైజర్స్ బుకింగ్ యాప్ అనేది రైతులు ఎరువులను సులభంగా బుక్ చేసుకోవడానికి, సరఫరాలో పారదర్శకత పెంచడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిజిటల్ వేదికని ఎంఏఓ అన్నారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను రైతులంతా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే కపస్ కిసాన్ యాప్ పై కూడా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాధా రాణి, తహసిల్దార్ అయ్యప్ప, ఎంపీ ఓ శ్రీలత వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.





## పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం

### సమావేశం నిర్వహించిన ఎంపీడీవో రాధా రాణి



**యాచారం, జనవరి 9 (ప్రజాజ్యోతి):** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధా రాణి ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పన్నుల వసూళ్లు, నర్సరీల పెంపకం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై, పారిశుద్ధ్య నిర్వహణ, ఇంకుడు గుంతల నిర్మాణం ఇతర అంశాలపై ఎంపీడీవో కార్యదర్శులతో చర్చించారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సత్వరం పూర్తి చేయాలన్నారు. నిర్మాణ ప్రక్రియను పరిశీలించి లబ్ధిదారులకు సూచనలు చేయాలని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో భాగంగా లబ్ధిదారులంతా తప్పకుండా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టేలా ఇంకుడు గుంతల నిర్మాణాలపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడ పారిశుధ్య నిర్వహణ లోపం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షస్తూ పారిశుధ్యం పై చర్యలు తీసుకోవాలని చెప్పారు. నర్సరీల్లో మొక్కల పెంపకం పట్ల క్రమం తప్పకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బీజేపీ కుట్రలపై కాంగ్రెస్ ఉద్యమం

**పేదల ఉపాధిని దెబ్బ కొట్టేందుకు**

**మహాత్మాగాంధీ ఉపాధి హామీకి పాతర**

**ఈనెల 10 నుంచి ఫిబ్రవరి 25 వరకు నిరసనలు**

**మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మరెడ్డి**



**మహేశ్వరం, జనవరి 09,(ప్రజా జ్యోతి)** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని బీజేపీ కేంద్ర నాయకత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మరెడ్డి ఆరోపించారు. పేదలకు, వలస కూలీల కోసం నాటి యూ పి ఏ ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకం తెచ్చిందని కే ఎల్ ఆర్ గుర్తు చేశారు.కరోనా కష్టకాలంలో ఎంజైరేగా పథకం నిధులను అడ్డంగా మోడీ సర్కార్ తగ్గించిందని స్పష్టం చేశారు.కార్పొరేటర్లకు కూలీలను తక్కువ ధరకు అందించేందుకు వీబీ జీరామ్ జీ పేరుతో ఉపాధి హామీని దెబ్బతీసే పన్నాగం బీజేపీ చేస్తుందని లక్ష్మరెడ్డి మండిపడ్డారు.కేంద్ర, రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఆందోళనలకు సిద్దం కండి జనవరి 10 నుంచి ఫిబ్రవరి 25 వరకు 45 రోజుల పాటు ఎంజైరేగా బచావో సంగ్రామ్,ఈనెల 10న జిల్లా స్థాయిలో విలేకరుల సమావేశం, నిరాహార దీక్షలు,ఈనెల 11న జిల్లా కేంద్రాల్లో నిరసనలు ఈనెల 12 నుంచి 29 వరకు అన్ని గ్రామాల్లో సమావేశాలు, ఇంటింటి ప్రచారం,ఈనెల 30న వార్డు స్థాయిలో శాంతియుత ధర్నాలు,ఫిబ్రవరి 7 నుంచి 15 వరకు అసెంబ్లీ వద్ద రాష్ట్రస్థాయి ఘోరావ్, ఆందోళనలు,ఫిబ్రవరి 16 నుంచి 25 వరకు 4 ప్రధాన ర్యాలీలు రాష్ట్ర నాయకత్వం ఆదేశాలు– ఈనెల 20 నుంచి 30 వరకు గ్రామ సభలు పెట్టి జీ రామ్ జీ చట్టాన్ని ఏకగ్రీవ తీర్మానంతో తిరస్కరించాలి హైదరాబాద్ , సికింద్రాబాద్ లకు మినహాయింపు,15 లోక్ సభ నియోజకవర్గా లకు ఒక్కోమంత్రి బాధ్యత,ప్రతీ మండలాని కి ఒక్క నాయకుడిని ఇన్చార్జిగా నియమించాలి, ఫిబ్ర వరి 3న సీఎం మహబ నాబ్ నగర్ తో ప్రారంభించి ఉమ్మడి 9 జిల్లాల్లో ప్రచారం ములుగు సభకు సోనియాగాంధీని ఆహ్వానిస్తాం మహాత్మాగాంధీజీ ఉనికి దేశం నుంచి తొలగించే కుట్ర, పేదల పొట్ట కొట్టేందుకు చేస్తున్న కుయుక్తులను తిప్పికొట్టాలని కే ఎల్ ఆర్ పిలుపునిచ్చారు.

# జిహెచ్ఎంసి హైదరాబాద్ వద్దు -- సైబరాబాద్ ముద్దు

-కలిసికట్టుగా పోరాడితే విజయం మనదే

- మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం, జనవరి 09, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో ఇటీవల జిహెచ్ఎంసిలో విలీనమైన తుక్కుగూడ, మంఖల్ ప్రాంతాలకు చెందిన ముఖ్య నాయకులతో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిహెచ్ఎంసి విలీనంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మా ప్రాంతాలను జిహెచ్ఎంసిలో కలిపి హైదరాబాద్‌లో విలీనం చేయడం ఆందోళనకరమని, దీని వల్ల రంగారెడ్డి జిల్లా స్వరూపమే మారిపోతుందని విమర్శించారు. ముఖ్యంగా పాత బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్పల్లి మున్సిపాలిటీ, తుక్కుగూడ, మంకాల ప్రాంతాలను హైదరాబాద్‌లో కలపడం వల్ల స్థానిక ప్రజలు తీవ్రంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన ఉద్యమ కార్యాచరణతోనే జిహెచ్ఎంసి హైదరాబాద్ వద్దు సైబరాబాద్ ముద్దు ఖచ్చితంగా సాధించుకుంటామని స్పష్టం చేశారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలకు ఇప్పటి నుంచే అందరూ సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమిష్టిగా పోరాడితే ప్రతి రంగంలో విజయం మనదేనని నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసిలో విలీనమైన తుక్కుగూడ, మంకాల ప్రాంతాలకు చెందిన ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి వేడుకలు

-రంగోలి పోటీలతో ఉత్సాహభరిత వాతావరణం

-మహేశ్వరం ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేష్



**మహేశ్వరం, జనవరి 09, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ ఆదేశాల మేరకు కళాశాల సాంస్కృతిక విభాగము ఆధ్వర్యంలో రంగోలి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ మాట్లాడుతూ సంక్రాంతి వంటి సంప్రదాయ పండుగలు మన సంస్కృతి, ఐక్యత, ప్రకృతి పట్ల గౌరవాన్ని గుర్తు చేస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, సృజనాత్మకత, సామాజిక స్పృహను పెంపొందిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం మొత్తం విద్యార్థుల చేతుల మీదుగా రూపొందించిన రంగురంగుల రంగవల్లికలతో పండుగ వాతావరణాన్ని తలపించింది. సంక్రాంతి పండుగకు ప్రత్యేకమైన అంశాలు, పల్లె సంస్కృతి, వ్యవసాయ ప్రాధాన్యత, ప్రకృతి సౌందర్యం వంటి భావాలను ప్రతిబింబించేలా విద్యార్థులు ఎంతో సృజనాత్మకంగా రంగోలి చిత్రాలను రూపొందించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం వైస్ ప్రిన్సిపల్ ఇంతేజుద్దీన్ ఫారూఖ్, ఎన్ఎస్ఎస్ విభాగ అధికారిణి డాక్టర్ జాహెదబేగం నరేందర్ రెడ్డి, డాక్టర్ చెన్నోజి, డాక్టర్ ఫర్ హత్ నాజ్నీన్, డాక్టర్ గోపాల్, కుమార్, యం సునీత, రవళిక, శిరీష స్నేహ సుమతి సన్నీ సురేష్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్తులు పాల్గొన్నారు.

# దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

- ఇంద్రకటి రాకేష్ గౌడ్ అనే వ్యక్తిపై జరిగిన దాడిని ఖండించిన
- గౌడ సంఘం మండల అధ్యక్షుడు సరికొండ వెంకటేష్ గౌడ్
- ఆనెగౌని పాండుగౌడ్, దామోదర్ గౌడ్



**మహేశ్వరం, జనవరి 09, (ప్రజా జ్యోతి)** దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు సరికొండ వెంకటేష్ గౌడ్, ఆనెగౌని పాండుగౌడ్, దామోదర్ గౌడ్ డిమాండ్ చేశారు. బీసీ గౌడ సామాజిక వర్గానికి చెందిన ఇంద్రకంటి రాకేష్ గౌడ్ పై ప్రభాకర్ రెడ్డి, అతని భార్య శమంతకమణి అనుచరులు నిన్న జరిపిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని గౌడ సంఘం మండల అధ్యక్షుడు సరికొండ వెంకటేష్ గౌడ్, ఆనెగౌని పాండుగౌడ్, దామోదర్ గౌడ్ అన్నారు. కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ మీటింగులో బీసీ గౌడ కులానికి చెందిన ఇంద్రకాంటి రాకేష్ గౌడ్ అనే వ్యక్తిపై ప్రభాకర్ రెడ్డి, అతని భార్య ప్రోద్బలంతో వారి అనుచరులు జరిపిన దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావు లేదని సామాన్య పౌరులపై, ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు చెందిన వ్యక్తులపై అధికార గర్వంతో ఇలాంటి దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. బాధితుడు తన పనులు చేసుకుంటుండగా, ప్రభాకర్ రెడ్డి అనుచరులు అకారణంగా గొడవకు దిగి, అమానుషంగా భౌతిక దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో బాధితుడు తీవ్రంగా గాయపడ్డాడు కేవలం రాజకీయగా ఎదురుకోనే దమ్ములేక వ్యక్తిగత కక్షలతోనే బలహీన వర్గాల మీద తమ ప్రతాపాన్ని చూపించడం వారి అహంకారానికి నిదర్శనం అన్నారు. దాడికి పాల్పడిన నిందితులను, వారిని ప్రోత్సహించిన ప్రభాకర్ రెడ్డి అతని భార్యపై తక్షణమే కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. బీసీలపై దాడులు ఆపాలని కుల వివక్షతో గానీ, రాజకీయ బలంతో గానీ బీసీలపై జరుగుతున్న ఇలాంటి దాడులను ప్రభుత్వం పోలీసులు ఉక్కుపాదంతో అణచివేయాలని ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలని బాధితుడికి న్యాయం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు సరికొండ వెంకటేష్ గౌడ్, ఆనెగౌని పాండుగౌడ్, దామోదర్ గౌడ్, పలస వెంకటేష్ గౌడ్, గిల్లికత్తుల దేవేందర్ గౌడ్, నాయిని యాదయ్య గౌడ్, బుడ్డోల్ల మల్లేష్ గౌడ్, నరసింహ గౌడ్, కృష్ణ గౌడ్, గడిగ రాములు గౌడ్, ఇంద్రకంటి కుమార్ గౌడ్, ఏ శ్రీనివాస్ గౌడ్, గడిగ సత్తయ్య గౌడ్, యాదయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అంటువ్యాధుల నుంచి వ్యక్తిగతీకరించిన వైద్యం దాకా భారత్ నేడు భవిష్యత్ ఆరోగ్య సంరక్షణ దశలోకి ప్రవేశిస్తోంది: డాక్టర్ జితేంద్ర సింగ్



**హైదరాబాద్ జనవరి 09, (ప్రజా జ్యోతి)** అరుదైన, జన్యు వ్యాధుల ముందస్తు గుర్తింపుతోపాటు అందుబాటు వ్యయంతో వాటికి చికిత్స చేయడం ఆరోగ్య సంరక్షణ రంగంలో నేడు అతిపెద్ద సవాళ్లని కేంద్ర శాస్త్ర-సాంకేతిక, భూవిజ్ఞాన (స్వతంత్ర బాధ్యత), అంతరిక్ష, అణుశక్తి శాఖలు సహా పీఎంవో సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. ఈ రోజు హైదరాబాద్‌లో ఓ కార్యక్రమం సందర్భంగా ప్రసంగిస్తూ- జన్యుశాస్త్రం, బయోటెక్నాలజీ, వ్యాధి నివారక ఆరోగ్య సంరక్షణ మార్గంలో సంక్లిష్ట ఆరోగ్య సమస్యల పరిష్కారానికి దేశం శాస్త్రీయంగా, ఆర్థికంగా సన్నద్ధమైందని ఆయన పేర్కొన్నారు హైదరాబాద్‌లోని డీబీటీ-బీఆర్ఐసీ సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ (సీడీఎఫ్‌డీ)ని ఆయన ఇవాళ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ 'సమర్థ్' జా తీయ నైపుణ్యాభివృద్ధి కేంద్రానికి శంకుస్థాపన చేయడంతోపాటు 'ఐడీఈఏ-ఎన్ఏ బీఆర్ఐసీ-సీడీఎఫ్‌డీ' టెక్నాలజీ ఇంక్యుబేటర్‌ను మంత్రి ప్రారంభించారు. మునుపటి దశాబ్దాల్లో అంటువ్యాధులతో పోరాడుతూ వచ్చిన దేశంగా పరిగణలోగల భారత్ ఇప్పుడు తదుపరి తరం ఆరోగ్య సంరక్షణ దశలోకి ప్రవేశించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఈ మేరకు మాలిక్యులర్ డయాగ్నస్టిక్స్, జీనోమ్ సీక్వెన్సింగ్, వ్యక్తిగతీకరించిన వైద్యం ఆరోగ్య సంరక్షణకు ప్రపంచ కూడలిగా మారుతున్నదని చెప్పారు. ప్రయోగశాలల్లో పరిశోధనల విజయాలను వాస్తవ జీవన పరీక్ష ఫలితాలతో అనుసంధానించడంలో 'సీడీపీఎఫ్‌డీ' వంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో ప్రభుత్వ విధానాల దిశను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. ఎర్రకోట పైనుంచి ఆయన ప్రసంగాల్లో పలుమార్లు ప్రధానంగా ప్రకటించిన మేరకు బయోటెక్నాలజీ, ఆరోగ్య రంగాలకు మునుపెన్నడూ ఎరుగని రీతిలో ప్రాధాన్యం లభిస్తున్నదని మంత్రి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో బయో-ఇ3 విధానాన్ని ఆయన ప్రకటించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా శాస్త్రవేత్తలు, అంకుర సంస్థలు, యువ ఆవిష్కర్తలలో విస్తృత ఉత్సుకత ప్రేరేపించిందని వివరించారు. దేశం నేడు పెద్ద ఎత్తున జీనోమ్ సీక్వెన్సింగ్ ఆధారిత పీడియాట్రిక్ జన్యు వ్యాధుల కార్యక్రమాలు సహా హీమోఫీలియా వంటి పలు అంశాల్లో ప్రగతిశీల కృషితో భారత్ వేగంగా పురోగమిస్తున్నదని డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఇలాంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు విభిన్న చికిత్స విధానాలు అవసరం కావచ్చునని, ఈ నేపథ్యంలో ప్రస్తుతం సాగుతున్న కృషి వ్యక్తిగతీకరించిన వైద్య శకానికి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను సిద్ధం చేస్తున్నదని చెప్పారు. అరుదైన వ్యాధుల అంశాన్ని ప్రస్తావిస్తూ- దేశంలో ఈ వ్యాధుల చికిత్స సంబంధిత తొలి జాతీయ విధానాన్ని 2021లో ప్రవేశపెట్టింది మోదీ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. ప్రభుత్వ విధానాల్లో వినూత్న మార్పును సూచించడంతోపాటు దూరదృష్టి, సార్వత్రిక శాస్త్రీయ వనరులను ఇది ప్రతిబింబిస్తుందని మంత్రి అన్నారు. వ్యాధుల గుర్తింపు మాత్రమే సరిపోదని, బాధితులకు పటిష్ఠ చికిత్సను కూడా అందుబాటులోకి తేవాల్సి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ ద్వారా సంప్రదాయ వైద్య విధానాల సంస్థాగతీకరణతోపాటు యోగాను వ్యాధి నివారక ఆరోగ్య ఉపకరణంగా ప్రపంచం గుర్తించడం వెనుక ప్రభుత్వ ప్రోత్సహిస్తున్న సమగ్ర ఆరోగ్య సంరక్షణ నమూనాను కూడా మంత్రి ప్రస్తావించారు. అలాగే జీవనశైలి, జీవక్రియ రుగ్మతల నిర్వహణ దిశగా ఆరోగ్య శ్రేయో విధానాలను ఆధునిక వైద్యంతో జోడించడం సానుకూల ఫలితాలిచ్చిందని ఆయన అన్నారు. ఈ పర్యటన సందర్భంగా 'సీడీఎఫ్‌డీ'లో సాగుతున్న పరిశోధన-ఆవిష్కరణ కార్యకలాపాలను డాక్టర్ జితేంద్ర సింగ్ సమీక్షించారు. జీనోమ్ సీక్వెన్సింగ్ కార్యక్రమాలతోపాటు ప్రజలకు అవగాహన కల్పన లక్ష్యంగా చేపట్టిన కృషి తదితరాలను ఆయన ప్రశంసించారు. బయోటెక్నాలజీపై విశ్వాసం, ఆసక్తిని పెంచడం కోసం పౌరులకు... ముఖ్యంగా యువతకు అర్థమయ్యే భాషలో శాస్త్రవిజ్ఞానాన్ని చేరువ చేయడం అత్యావశ్యకమని మంత్రి అన్నారు. దేశంలో బయోటెక్ అంకుర సంస్థల సంఖ్య కొన్నేళ్లుగా అనేక రెట్లు పెరిగిందని, భారత్‌లో బయో-ఆర్థిక వ్యవస్థ వికాసానికి ఈ రంగం ఎంతగానో తోడ్పడుతుందన్నిడాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. బయోటెక్నాలజీ పరిశోధన-ఆవిష్కరణ మండలి (బీఆర్ఐసీ) ఏర్పాటుతో సంస్థల మధ్య సమన్వయం బలోపేతమై, ఉన్నత-ప్రభావ పరిశోధనలతోపాటు పరిశ్రమ భాగస్వామ్యానికి దారితీసిందన్నారు. టీకాలు, వ్యాధి నివారక ఆరోగ్య సంరక్షణ రంగం పరంగా భారత్ ప్రపంచంలో అగ్రస్థానానికి చేరుతున్నదని మంత్రి స్పష్టం చేశారు. స్వదేశీ ఆవిష్కరణలు నేడు జాతీయంగా అమలు కావడంతోపాటు ప్రపంచ దేశాల మధ్య వాటి ఆదానప్రదానం కూడా సాగుతున్నదని తెలిపారు. ఆ మేరకు ప్రపంచ ఆరోగ్య భద్రతలో భారత్ పాత్ర మరింత బలోపేతం అవుతున్నదని పేర్కొన్నారు. చివరగా- దేశ జనాభాలో దాదాపు 70 శాతం మంది 40 ఏళ్లలోపు వయస్కులేనని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. అందువల్ల ముందస్తు రోగ నిర్ధారణ, వ్యాధి నివారక ఆరోగ్య రంగంపై నిశితంగా దృష్టి సారించడం జాతీయ స్థాయిలో అత్యావశ్యకమని ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా సీడీఎఫ్‌డీ పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఇటువంటి సంస్థలు ఆరోగ్యకర, బలమైన, భవిష్యత్ సంసిద్ధ భారత్ రూపకల్పనలో అర్థవంతంగా దోహదం చేస్తున్నాయంటూ మంత్రి తన ప్రసంగం ముగించారు.

# సీతారాంపురంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**బోయిన్ పల్లి, జనవరి 9 (ప్రజా జ్యోతి ):** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సీతారాంపురం లోని శివ పంచాయతన హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బోర్డు మాజీ సభ్యులు కే. పాండు యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ముగ్గుల పోటీలను ప్రారంభించారు. బస్తీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ రంగురంగుల ముగ్గులతో ప్రాంగణాన్ని సుందరంగా మలిచారు. సంప్రదాయ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా రూపొందించిన ముగ్గులు అందరి మన్ననలను పొందాయి.



# విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్న చిలుకూరు మల్లికార్జున స్వామి ఆలయం బోనాలకు ముస్తాబ్

**చిలుకూరు శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు**
**ఈనెల 11 న ఆదివారం చిలుకూరు భ్రమరాంబఆలయ బోనాలు**
**ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగేరి మల్లేష్**





**మొయినాబాద్ జనవరి 09 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని చిలుకూరు గ్రామ రెవెన్యూలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఈనెల 11న శ్రీ చిలుకూరు భ్రమరాంబ దేవాలయం నందు బోనాలు జరుపుకునే భక్తులకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు సంగేరి మల్లేష్ తెలిపారు. ఆదివారం చిలుకూరు మల్లికార్జున స్వామికి. ఎల్లమ్మ తల్లికి బోనాలు భక్తులు సమర్పిస్తారు. మొయినాబాద్ మండల పరిధి పోలీస్ శాఖ అధికారులు కూడా ఎందుకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నారు. చిలుకూరు మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ ఈనెల, 11 వ తేదీన ఆదివారం బోనాలు జరుపుకోవడానికి. అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్టు గురువారం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మల్లికార్జున స్వామి కి బోనాలు సమర్పించుకోవాలని అనంతరం అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ కార్యదర్శి గున్నాల గోపాల్ రెడ్డి, మరియు రవీందర్ రెడ్డి, చిలుకూరు మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు సంగేరి మల్లేష్ తెలియజేశారు,

# పేదోడికి సొంతి ఇంటి కళ నెరవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- మహేశ్వరంలో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసిన
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్
- ఇందిరామ్మ కమిటీ సభ్యులు స్వర్ణ గంటి సుభాష్
- కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంగారిగల్ల లాజర్



**మహేశ్వరం, జనవరి 09, (ప్రజా జ్యోతి)** పేదోడికి సొంతి ఇంటి కళను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగామహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో రెండో వార్డులో ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమంలోసీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాకి ఈశ్వర్ మాట్లాడుతూ పేదల సంక్షమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. పేదల సంక్షమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, ఇందిరామ్మ కమిటీ సభ్యులు స్వర్ణ గంటి సుభాష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బంగారిగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్, మహేశ్వరం గ్రామపంచాయతీ ఒకటవ వార్డు మెంబర్ బేబీ మక్బాజి, గ్రామ పెద్దలు గదగుడి బిక్షపతి. గద గూటి శ్రీరాములు, గదగుటి మహేందర్, సోషల్ మీడియా వారియర్స్ నడికుడ రాకేష్, దిద్దల గణేష్, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గద గూటి లావణ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ పోరాట గడ్డపై అందోజు రవీంద్రాచారి జన్మదిన వేడుకలు





**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 09 (ప్రజాజ్యోతి)** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రావి నారాయణరెడ్డి కాలనీ ఫేజ్ 3 భూ పోరాట కమిటీ అధ్యక్షుడు అందోజు రవీంద్రాచారి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భూ పోరాట గడ్డ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం పక్కన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భూ పోరాటంలో పాల్గొంటున్న నిరుపేదలు భారీ సంఖ్యలో అక్కడికి చేరుకొని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆందోజు రవీంద్ర చారి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి ఆందోజు రవీంద్ర చారి కి శాలువా కప్పి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ తన జీవితం పేద ప్రజలకే అంకితం అని, గూడు లేని ప్రతి నిరుపేదకు నీడ కల్పించాలని లక్ష్యంతో భూ పోరాటాలు కొనసాగించి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇళ్లస్థలాలు ఇప్పించడం జరిగిందన్నారు. నిరుపేదలే తన కుటుంబంగా భావించి పుట్టినరోజు వేడుకలను నిరుపేదల మధ్య జరుపుకోవాలనేది చిరు కోరిక అన్నారు. భూ పోరాట కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆత్మసంతృప్తినిచ్చిందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు, శ్రేణులు శాలువాలతో సత్కరించి కేక్ తినిపించి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకుడు సామిడి శేఖర్ రెడ్డి, సిపిఐ పార్టీ అబ్దుల్లాపూర్ మెట్టు మండలం కార్యదర్శి మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరిసింగ్ నాయక్, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్, వార్డ్ సభ్యులు కేతరాజు నరసింహ, ప్రసాద్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకుడు వేణుగోపాల్ చారి, మహిళ నాయకురాలు కాటి అరుణ, వట్టి నవనీత, సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల్ కౌన్సిల్ సభ్యులు డోల రాములు, సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల కౌన్సిల్ సభ్యులు మంగళపల్లి రవి, బిఓసి రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు పానుగంటి సాయిలు, బిఓసి అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాకారం గ్రామంలో విద్యుత్ సమస్యలు పరిష్కారం

**-సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్**



**మొయినాబాద్ జనవరి 9 (ప్రజాజ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని బాకారం గ్రామంలో శుక్రవారం రోజు గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్యలను భాకారం గ్రామపంచాయతీ పాలకవర్గం కలిసి, వెలుగని వీధి దీపాలను తీసి కొత్త వీధి దీపాలను, కొన్నిచోట్ల వైర్ సమస్య ఉండడంతో, కొత్తగా వైర్ వేసి వీధి దీపాలను వెలిగించారు, బాకారం గ్రామంలో సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్, మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, సమస్యలపై నిత్యం పోరాడుతూ, ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుండి పాలకవర్గం సభ్యులతో కలిసి సమస్యలను పరిష్కారం చేస్తున్న గ్రామ సర్పంచ్ వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి, 5 వార్డు సభ్యులు ఉపేందర్ యాదవ్, రవి, దినేష్ రెడ్డి, శ్రీకాంత్, మహేందర్, శివ గౌడ్, రామ్ రెడ్డి, జగన్నాథ్, తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా విద్యారణ్యం వేదపాఠశాల ఎనిమిదో వార్షికోత్సవం

**-రుగ్, యజుర్వేదాల అధ్యయనంతో పాటు ఆధునికవిద్య సమ్మేళనం**




**హైదరాబాద్, జనవరి 09 (ప్రజా జ్యోతి) :** రుగ్, యజుర్వేదాల అధ్యయనంతో పాటు ఆధునిక విద్య సమ్మేళనంతో నిర్వహించబడుతున్న విద్యారణ్యం వేద పాఠశాల ఎనిమిదో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు విద్యారణ్యం వ్యవస్థాపకులు మాడుగుల శశిభూషణ సోమయాజి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయ౦న మాట్లాడుతూ వేద విజ్ఞానాన్ని ఆధునిక విద్యతో సమ్మేళనం చేస్తూ గురు-శిష్య పరంపరను సజీవ, కాలానుగుణంగా అభివృద్ధి చెందే శక్తిగా నిలుపుకోవడమే విద్యారణ్యం ఉద్దేశం అన్నారు. సంప్రదాయ వేద మంత్రోచ్చారణలతో ప్రారంభమైన ఈ కార్యక్రమం విద్యార్థుల వేదపారాయణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. సంగీతం, పాఠ సంచలనం, విలువిద్య, కలరి, దండ ప్రయోగం, బౌద్ధిక ప్రదర్శనలతో విద్యార్థులు తమ ప్రతిభను చాటారని తెలిపారు. వార్షిక నివేదికను సమర్పించిన అనంతరం విద్యారణ్యం తెలుగు క్యాలెండర్, వెబ్సైట్, లోగో, రాజశ్యామల అమ్మ వారి కోటి నామాల గ్రంథం, విద్యారణ్యం బ్రాండింగ్ కిట్ విడుదల చేసినట్లు చెప్పారు. విశిష్ట అతిథులుగా శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ అభినవోద్దండ విద్యాశంకర భారతి స్వామీజీలు హాజరైనట్లు చెప్పారు. శాంతా బయోటెక్నిక్స్ వ్యవస్థాపకులు పద్మభూషణ్ డా. వరప్రసాద్ రెడ్డి, ఏపీ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్. వి. సుబ్రహ్మణ్యం, క్వాడ్రెంట్ సీఈవో వంశీ రెడ్డి, నరేంద్ర కామరాజు (ప్రణవ్ ప్రణీత్), పలువురు సీనియర్ రక్షణ దళాల మాజీ అధికారులు హాజరైనట్లు చెప్పారు.

# సాంకేతిక వృద్ధిలో బిట్స్ విద్యార్థుల పాత్ర కీలకం

### -తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ
### -హైదరాబాద్‌లో బిట్స్ పిలానీ గ్లోబల్ మీట్ ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 09 (ప్రజా జ్యోతి) :** భారత సాంకేతిక వృద్ధిలో బిట్స్ విద్యార్థుల పాత్ర కీలకం అని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. హైదరాబాద్‌లో బిట్స్ పిలానీ ప్రతిష్టాత్మక గ్లోబల్ మీట్–2026, అంతర్జాతీయ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమ వానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ ప్రపంచ సాంకేతిక కేంద్రంగా భారత దేశ కీర్తిని స్థాపించడంలో బిట్స్ పిలానీ వంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారా ల(ఎల్ఈటీ, ఎఫ్) శాఖ ప్రిన్సిపల్ సెక్ర రీ దాన కిషోర్(ఐఏఎస్) మాట్లాడుతూ సాంకే తికత, నాణ్యమైన విద్య ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. వర్క్‌ఫోర్స్ డెవలప్‌మెంట్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, నిరంతర అభ్యాసంలో బిట్స్ వంటి సంస్థలు జాతీయ భాగస్వామిగా ఎలా సహకరిస్తున్నాయో వివరించారు. బీజీఎం–26 ఛైర్‌పర్సన్ అనిత సాకూరు మాట్లాడుతూ మొదటి రోజు ముగింపులో ఇన్‌స్టిట్యూట్ వారసత్వాన్ని, స్నేహాన్ని చాటిచెప్పే సంప్రదాయ 'ఖవ్వాలీ' ప్రదర్శనతో కూడిన సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ(ఎఫ్ఏసీ), బిట్స్ గ్రూప్ వైస్ ఛాన్సలర్ ప్రొ.వి.రామగోపాల్ రావు, ఇన్వెంటస్ క్యాపిటల్ పార్ట్‌నర్స్ ఎంజెల్ ఇన్వెస్టర్ కన్వల్ రేఖి, బీజీఎం–26 చీఫ్ సీఈఓ మయూర్ పట్నాలా తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితా పై నివేదిక పంపించాం

### -జాబితాలో సవరణపై 90 ఫిర్యాదులు వచ్చాయి
### -మున్సిపల్ కమిషనర్ యాదగిరి

**తాండూరు జనవరి 9 ప్రజా జ్యోతి:–** ప్రస్తుతం జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఓటర్ల జాబితాను అధికారికంగా ప్రచురించిన తరుణంలో పలువురు అభ్యంతరాలను తెలుపుతూ ఫిర్యాదు చేసినట్లు తాండూరు మున్సిపల్ కమిషనర్ యాదగిరి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. అభ్యంతరల స్వీకరణలో భాగంగా తాండూర్ పురపాలక సంఘం లోని 36 వార్డులకు సంబంధి ంచిన పలువురు యువకులు, రాజకీయ నాయకులు 90 వరకు ఫిర్యాదులు చేశారని చెప్పారు. ఒకో ఫిర్యాదులో ఒకో విధంగా డిమాండ్ ఉందన్నారు. ఓటు హక్కు ఉన్నచోట కాకుండా మరో ప్రదేశంలో నివాసం ఉండడంతో పాటు కొందరు వలస వెళ్లిన వ్యక్తులకు ఓటు ఎలా ఉంటుందని కొందరు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. దీనిపై నివే దిక తయారుచేసి ఉన్నత స్థాయి అధికారులకు పంపించమని చెప్పారు. అదేవిధంగా 12న ఓటర్ల జాబితాను పూర్తి స్థాయిలో అందుబాటులో పెడతామన్నారు. తుది జాబితాను ఈ నెల 16న విడుదల చేస్తామని చెప్పారు.



# పరిగి లో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, జనవరి 09 (ప్రజాజ్యోతి):** పరిగి పట్టణంలోని 12, 13, 15 వార్డులలో రూ.50 లక్షల ఎమ్మెల్యే నిధులతో నిర్మించిన సిసి రోడ్లను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థా నిక నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం 14వ వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి కొత్త బోర్ వెల్ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించి, పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదురుగా రూ.30 లక్షల వ్యయంతో నిర్మించనున్న పబ్లిక్ టాయిలెట్స్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం నస్కల్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి, పనులను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.50 కోట్లతో పనులు టెండర్ దశలో ఉన్నాయి సీసీ రోడ్లు, మురికి కాలువలు, పట్టణంలోని అన్ని వార్డులలో రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, పరిగి మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభి టవృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు పార్ధసారథి పంతులు, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనువంతు ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్వర్, పాలాద్రి శ్రీనివాస్ గుప్తా, కడుమూరి శ్రీను, దండు అశోక్, అనెం ఆంజనేయులు, తౌరియా నాయక్, కుడుములు వెంకటేష్, అక్బర్, శ్రీధర్ నస్కల్ వెంకటయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డి, రవి కాంత్ రెడ్డి, గణేష్ అలాగే మున్సిపల్ అధికారులు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు



**బషీరాబాద్ జనవరి 09 ప్రజా జ్యోతి**పేకాట ఆడుతున్న నలుగురిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ నుమాన్ అలీ తెలిపిన వివరాల ప్రకారం తేదీ 09 ఉదయం అందాజ 10:30 గంటల సమయంలో 1.చవాన్ శివరాం, పర్శనాయక్ తాండ 2.యం.డి. శాబుద్దిన్ బషీరాబాద్, 3.మహమ్మద్ మహబాబ్ బషీరాబాద్, 4.సి.శ్రీనివాస్ బషీరాబాద్ నలుగురు కలిసి బషీరాబాద్ గ్రామంలోని హన్మయ్య గౌడ్ కల్లు కాంపౌండ్ ప్రక్కన గల ఖాళీ స్థలము నందు సులభం గా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో నలుగురు కలిసి మూడు ముక్కలాట (పత్తలాట) ఆడుతుండగా హెడ్ కానిస్టేబుల్ అనిల్ కుమార్ తనసిబ్బంది అట్టి వ్యక్తులను అదుపులోకి తీసుకుని పంచుల సమక్షంలో పంచనామ నిర్వహించి తనిఖీ చేయగా వారి వద్ద 1360/– రూపాయల పేకాట ఆడిన పేకముక్కలు లభించగా వ వాటిని పంచుల సమక్షంలో స్వాధీన పరుచుకొని బషీరాబాద్ పి.యస్. కు తరలింఛి అనిల్ కుమార్ పిర్యాదు చేయగా ఏఎస్ఐ నారాయణ కేసునమోదు చేసి దర్యాప్తు చేయనైనది. ఎస్ఐ నుమాన్ అలీ తెలిపారు.

# ప్రాథమిక పాఠశాల హుస్సేన్ పూర్ లో ఘనంగా ముగ్గుల పోటీలు

### ముఖ్య అతిథి గా హాజరైన సర్పంచి దొడ్ల అంజిలప్ప



**కొడంగల్ జనవరి 09 ప్రజా జ్యోతి న్యూస్ :** శుక్రవారం కొడంగల్ మండలము హుస్సేనపూర్ గ్రామంలో ని ప్రాథమిక పాఠశాల లో ముగ్గుల పోటీ నిర్వహించారు గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథి గా పాల్గొన్న సర్పంచి దొడ్ల అంజిలప్ప బహుమతులు ప్రధానం చేశారు . మొదటి బహుమతి శృతి మరియు నవ్య శ్రీ, రెండో బహుమతి అక్షయ మరియు హన్సిక , మూడో బహుమతి సింధు మరియు అక్షత లకు బహుమతుల ప్రధానం చేశారు ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లూరీ క్రాంతి కుమార్, విద్యార్థులు మరియు గ్రామస్థులు హన్మంత్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ని ప్రారంభించిన సర్పంచ్

### గ్రామ పెద్దలు మరియు సర్పంచ్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 09 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న చౌడాపూర్ గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. చదువుతోపాటు ఆటలు కూడా ఎంతో ముఖ్యమని చెప్పడం జరిగింది. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో ఆడాలని అదేవిధంగా గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆటల లో ఒక ఉన్నత స్థాయిలో ఎదగాలని కోండం జరిగింది. ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యా నికి ఎంతో ఉత్సాహం పెంచుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దాతలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొనడం జరిగింది.